# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ

**పత్రిక ప్రకటన** **తేది.23.08.2023**

## చైన్ స్నాచింగ్ లు చేస్తున్న నిందితుడి అరెస్ట్

**అతని వద్ద నుండి సుమారు 87 గ్రాముల బంగారు ఆభరణాలు అనగా మొత్తం సుమారు 6 లక్షలు 10 వేలు రూపాయలు విలువ గల దొంగ సొత్తు స్వాధీనం.**

ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్ ల ను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు, డి.సి.పి, గౌతమీ శాలి ఐ.పి.ఎస్., క్రైమ్ ఏ.డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, క్రైమ్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ ల పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో చైన్ స్నాచింగ్ కేసులు చూసే సి సి ఎస్ బృందానికి రాబడిన సమాచారం మేరకు లా & ఆర్డర్ సిబ్బంది సహకారంతో ది 23-08-2024 తేదీన ఉదయం పడమట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామలింగేశ్వర నగర్ ఇస్కాన్ టెంపుల్ దగ్గర గల ఆర్చ్ వద్ద అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని సి.సి.ఎస్.సెంట్రల్ డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.వి.వి. లక్ష్మినారాయణ గారు, వారి సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని విచారించగా

నిందితుడు పల్నాడు జిల్లా నరసరావుపేట దగ్గర లింగం గుంట్ల గ్రామానికి చెందిన యన్నం. సాయి తేజ రెడ్డి. వయస్సు 22 సంవత్సరాలు. Degree(B.A) చదువు పూర్తిచేసుకుని ప్రస్తుతం ఖాళీగా ఉంటూ. నిందితుడు మద్యం, సిగరెట్లు సేవించటం, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడటం మరియు ఇతర చెడు వ్యాసానాలు అలవాట్లుకు బానిస అయినాడు. ఈ చెడు వ్యసనాలకు సరైన సంపాదన ,డబ్బులు లేక ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని చెయిన్ స్నాచింగ్ లు చేద్దామని నిర్ణయించుకొని నర్సరావుపేట మరియు విజయవాడ లోని కొన్ని ప్రాంతాలలో తన మోటార్ సైకిల్ యమహా ఎఫ్.జడ్ పై హెల్మెట్ ధరించి చెయిన్ స్నాచింగ్ ల చేస్తుండేవాడు.

ఈ క్రమంలో నిందితుడు గత మూడు నెలలలో పటమట మరియు మాచవరం పోలీస్ స్టేషన్ లో పరిధిలోని జరిగిన మూడు చైన్ స్నాచింగ్ లు మరియు నరసారావు పేట పరిధిలో ఒక స్నాచింగ్ చేసినాడు, ఇవే కాకుండా ఇంకో 4 చైన్ స్నాచింగ్ దొంగతనాలు ప్రయత్నించి విఫలమయ్యాడు. దొంగతనం చేసిన బంగారు చైనులను ఈరోజు అమ్ముకోవడానికి విజయవాడ రాగా పోలీసువారు అదుపులోకి తీసుకొని ఆ కేసులకు సంబంధించి సుమారు87 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగింది.

* * *